


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 266 | గురువారం 23- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## భారత్‌కు భారీ ఊరట..

### 50 నుంచి 15 శాతానికి తగ్గనున్న సుంకాలు..


### తుది దశకు అమెరికాతో వాణిజ్య ఒప్పందం!




**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఎప్పటి నుంచో వేచి చూస్తున్న భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం అతి త్వరలోనే ఫైనల్ అయ్యే సంకేతాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఈ వాణిజ్య ఒప్పందంతో భారత్‌పై ట్రంప్ విధించిన భారీ సుంకాలు దిగి రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 50 శాతం ఉన్న టారిఫ్‌లు కాస్తా.. 15-16 శాతానికి తగ్గే అవకాశం ఉందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించిన వివరాలను నేషనల్ మీడియా వెల్లడించింది. ఇక కేంద్ర ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ కూడా భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారుపై విశ్వాసం వ్యక్తం చేశారు.

## మరోసారి భూముల వేలానికి రెడీ అవుతోన్న హెచ్ఎండీఏ

- మరోసారి భూముల వేలం
- నియోపోలిస్‌లో 25 ఎకరాల భూమి వేలం
- ఈసారి హెచ్ఎండీఏ టార్గెట్ రూ.3 వేల కోట్లు




**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఎకరం ధర వంద కోట్ల రూపాయలు పలుకుతుందంటే.. ఇక్కడ ల్యాండ్‌కు ఎంత క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. మరీ ముఖ్యంగా ప్రభుత్వ విభాగాలు నిర్వహిస్తోన్న భూమల వేలానికి మంచి స్పందన లభిస్తోంది.

## ఏపీలో దారుణం..

### 8వ తరగతి బాలికపై వృద్ధుడు అత్యాచార యత్నం



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఏపీలో దారుణం చోటు చేసుకుంది. మైనర్ బాలికపై వృద్ధుడు అత్యాచారయత్నం చేశాడు. ఈ ఘటన కాకినాడ జిల్లా తునిలో చోటు చేసుకుంది. నారాయణరావు అనే వ్యక్తి జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికకు మాయ మాటలు చెప్పి ఓ తోటలోకి తీసుకువెళ్లాడు. గమనించిన కొందరు అతడిని నిలదీయడంతో తాను కౌన్సిలర్ అంటూ సమాధానం ఇచ్చాడు. బాలిక ఎవరో తనకు తెలియదని బుకాయించాడు. పోలీసులకు ఫోన్ చేస్తామని హెచ్చరించినా చేసుకోండని సమాధానం ఇచ్చాడు. ఇక ఈ ఘటనపై బాలిక బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గురుకుల పాఠశాల వద్ద బాలిక తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. బాధితురాలికి న్యాయం చేయాలని, నారాయణరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## దళారులే దందా చేస్తే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్లా? : కవిత



## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి..

### 'ఒరికా' ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** దేశంలోనే పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్‌లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈవో ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## ఈ నెల 30న తెలంగాణ బంద్


### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల ఇష్యూ

### బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు




## నా చావుకు కేటీఆర్, వాళ్లే కారణం

### బీఆర్ఎస్ మహిళా కార్యకర్త సంచలన పోస్ట్



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ మాజీ కార్యకర్త ఆశప్రియ సోషల్ మీడియాలో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ సంచలన పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా తనను వేధింపులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. తన చావుకు PJMR ,HS మరియు KTR కారణం అంటూ పేర్కొన్నారు. కొన్ని గంటల్లో తన నుండి ఎలాంటి పోస్ట్ రాకుండా చనిపోయాననే అర్థం అని తెలిపారు. వేధింపులకు సంబంధించిన ఆధారాలు అన్నీ తన వాట్సాప్ సెల్ఫ్ చాట్‌లో ఉన్నాయని చెప్పారు. తనపై వేధింపులకు ఎవరు కారణం అనేది అక్కడ ఉంటుందని చెప్పారు. ఇదే తన మరణ వాంగ్మూలం అని కేసు పెడితే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకువస్తుందని, అందుకే తాను చనిపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణలో మరో ఉప ఎన్నిక?

### జూబ్లీహిల్స్ తర్వాత మరో పొలిటికల్ దంగల్‌కు స్కెచ్!

- స్టార్ క్యాంపెయినర్ల లిస్ట్‌లో దానం పేరు సంచలనం
- స్పీకర్ నిర్ణయం ముందు వ్యూహాత్మక మాస్టర్ ప్లాన్?
- మరో ఉప ఎన్నికకు కాంగ్రెస్ సైనా?
- జూబ్లీహిల్స్ ఫలితమే నిర్ణయాత్మకం?
- బీఆర్ఎస్ - బీజేపీలకు చెక్ పెట్టే ప్లాన్

**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాజకీయం అంతా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చుట్టూ తిరుగుతోంది. నామినేషన్ల ప్రక్రియ ముగిసిపోయింది. దాఖలైన నామినేషన్లను ఇవాళ పరిశీలించనున్నారు. ఎల్లుండితో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనుంది. ఆ తర్వాత ప్రధాన పార్టీలన్ని ఇక ప్రచార పర్వాన్ని హోరెత్తించనున్నాయి. ఈ ఉప ఎన్నిక చాలెంజ్?గా మారిన నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సై అంటే సై అనేలా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో త్వరలో తెలంగాణలో మరో ఉప ఎన్నిక రాబోతోందా అనే చర్చ స్టేట్ పొలిటికల్ సర్కిల్?లో జోరుగా వినిపిస్తోంది.

**పక్కా వ్యూహాత్మకమేనా?:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే ఈ లిస్ట్ లో పార్టీ మారిన దానం నాగేందర్ పేరు సైతం ఉంది. దీంతో తమ పార్టీకి చెందిన దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీ ఎలా తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఫిరాయింపుల విషయంలో మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని గత జూలై 31న తెలంగాణ శాసనసభ స్పీకర్ కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 31వ తేదీలోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇటువంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ దానం పేరును తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చడం అంటే బీఆర్ఎస్ చేతికి అస్త్రాలు ఇచ్చినట్లేనని, కోర్టుల్లోనూ అధికారికంగా దానంపై చర్యలు తీసుకునేలా ఆయుధాలు అందిచినట్లేననే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే జూబ్లీహిల్స్ సెంగ్మెంట్?లో పట్టు ఉన్న దానం పేరును కాంగ్రెస్ జాబితాలో చేర్చడం వెనుక అధికార పార్టీ మాస్టర్ స్కెచ్ ఉందనే మాట వినిపిస్తోంది. ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ మరో ఉప ఎన్నికకు సమాయత్తం అవుతోందని అదులో భాగంగానే వ్యూహాత్మకంగానే దానం విషయంలో ఈ నిర్ణయం తీసుకుందనే టాక్ వినిపిస్తోంది.



## ఏపీ ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు



## ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనివ్వం..

### బండి సంజయ్ సెన్సేషనల్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా.. అంటూ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు వెళ్లారు. అక్కడ బండి సంజయ్, శ్రుంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. తాము బ్లాక్‌మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని హెచ్చరించారు. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా అని ధ్వజమెత్తారు. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలని బండి సంజయ్ ఆక్షేపించారు.

## దసరాకు భార్య... దీపావళికి భర్త సూసైడ్...

### పెళ్లయిన నెలకే ట్రాజెడీగా ముగిసిన లవ్‌స్టోరీ!



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రేమించుకున్నారు.. పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. కానీ కలిసి మాత్రం జీవించలేకపోయారు. దసరా రోజు భర్త తిట్టాడనే మనస్తాపంతో పెళ్లయిన వారం రోజులకే క్షణికావేశంలో భార్య బలవన్మరణానికి పాల్పడింది. తన వల్లే తన అర్ధాంగి చనిపోయిందనే మనస్తాపంతో దీపావళి నాడు భర్త కూడా తనువు చాలించాడు. అలా సక్సెస్ అయ్యిందనుకున్న వారి లవ్‌స్టోరీ.. పెళ్లయిన నెలలోపే విషాదాంతంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఎదురెదురు ఇండ్లలో ఉండే సంతోష్, గంగోత్రి ఆరేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ ప్రేమను పెద్దలకు చెప్పి ఒప్పించి సెప్టెంబర్ 26న పెళ్లి కూడా చేసుకున్నారు. దసరా పండుగ కావడంతో ఈ నెల 2వ తేదీన దంపతులిద్దరూ గంగోత్రి ఇంటికి వెళ్లారు. అక్కడ మాంసం కూరలో కారం ఎక్కువైందని గంగోత్రిని సంతోష్ మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన గంగోత్రి.. అదే రోజు రాత్రి అత్తారింటికి వెళ్లాక దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

## దసరాకు భార్య.. దీపావళికి భర్త సూసైడ్.. పెళ్లయిన నెలకే ట్రాజెడీగా ముగిసిన లవ్‌స్టోరీ!



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రేమించుకున్నారు.. పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. కానీ కలిసి మాత్రం జీవించలేకపోయారు. దసరా రోజు భర్త తిట్టాడనే మనస్తాపంతో పెళ్లయిన వారం రోజులకే క్షణికావేశంలో భార్య బలవన్మరణానికి పాల్పడింది. తన వల్లే తన అర్ధాంగి చనిపోయిందనే మనస్తాపంతో దీపావళి నాడు భర్త కూడా తనువు చాలించాడు. అలా సక్సెస్ అయ్యిందనుకున్న వారి లవ్‌స్టోరీ.. పెళ్లయిన నెలలోపే విషాదాంతంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఎదురెదురు ఇండ్లలో ఉండే సంతోష్, గంగోత్రి ఆరేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ ప్రేమను పెద్దలకు చెప్పి ఒప్పించి సెప్టెంబర్ 26న పెళ్లి కూడా చేసుకున్నారు. దసరా పండుగ కావడంతో ఈ నెల 2వ తేదీన దంపతులిద్దరూ గంగోత్రి ఇంటికి వెళ్లారు. అక్కడ మాంసం కూరలో కారం ఎక్కువైందని గంగోత్రిని సంతోష్ మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన గంగోత్రి.. అదే రోజు రాత్రి అత్తారింటికి వెళ్లాక దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

ప్రేమించి పెళ్లిచేసుకున్న అమ్మాయి తన కారణంగానే తనువు చాలించిందని సంతోష్ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. మనసు బాగోలేకపోవడంతో దీపావళి పండక్కి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నివాసం ఉండే తన అక్క దగ్గరకు వెళ్లాడు. అక్కడే మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. ఇలా భార్యాభర్తలిద్దరూ కూడా నెలలోపే మరణించడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# భారత్‌కు భారీ ఊరట..

### 50 నుంచి 15 శాతానికి తగ్గనున్న సుంకాలు..

### తుది దశకు అమెరికాతో వాణిజ్య ఒప్పందం!

మొదటి పేజీ తరువాయి

ఈ వాణిజ్య ఒప్పందంలో ప్రధానంగా ఎనర్జీ, వ్యవసాయం అనే రెండు అంశాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ ఒప్పందం కుదిరితే.. భారత్ నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అమెరికా సుంకాలను భారీగా తగ్గించనుండటం పెద్ద ఊరటగా మారనుంది. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు విధిస్తుండగా.. వాటిని 15 శాతం నుంచి 16 శాతానికి తగ్గించనున్నట్లు తెలుస్తోంది.

ఈ వాణిజ్య ఒప్పందంలో భాగంగా.. భారత్ క్రమంగా రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాతో జరుగుతున్న చర్చల్లో భాగంగా, నాన్ జెంటికల్లీ మోడిఫైడ్ అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ వంటి దిగుమతులను మరింత పెంచడానికి భారత్ అనుమతులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఒప్పందంలో సుంకాలు, మార్కెట్ అందుబాటును ఎప్పటికప్పుడు సమీక్షించే యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య దీపావళి సందర్భంగా మంగళవారం ఫోన్ కాల్ సంభాషణ జరిగింది. ప్రధానంగా వాణిజ్యంపై దృష్టి సారించామని.. ఎనర్జీ కూడా చర్చల్లో భాగమని ట్రంప్ తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తామని ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ట్రంప్ వెల్లడించారు.

ఇక ఈ ఫోన్ కాల్‌కు సంబంధించిన ప్రధాని మోదీ కూడా తన ఎక్స్ ఖాతా ద్వారా ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. అయితే వాణిజ్య చర్చలకు సంబంధించిన ఎలాంటి వివరాలను ప్రధాని మోదీ వెల్లడించకపోవడం గమనార్హం. ఇక భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది ప్రకటన ఈ నెలలోనే వెలువడనున్నట్లు తెలుస్తోంది. ఆసియాన్ సమ్మిట్‌లో భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందం ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్‌పై ట్రంప్ 25 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు.. అదనంగా మరో 25 శాతం సుంకాలను ఆ తర్వాత విధించారు. దీంతో ప్రస్తుతం భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై 50 శాతం సుంకాలు అమలు అవుతున్నాయి. ఈ సుంకాలను తగ్గించడం కోసం భారత్, అమెరికా మధ్య చర్చలు సుదీర్ఘంగా జరుగుతున్నాయి.

ఈ ఒప్పందం కుదరడానికి ప్రధాన అడ్డంకిగా వ్యవసాయ ఉత్పత్తులు, ఇంధన కొనుగోళ్లు మారాయి. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి షరతులు లేకుండా భారత మార్కెట్లలోకి అనుమతించాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. దానికి భారత్ ఒప్పుకోకపోవడంతో చర్చలు ముగియడం లేదు. అదే సమయంలో రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగించడం పైనా ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశాలపై పరస్పర అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే రష్యా చమురు దిగుమతులను భారత్ క్రమంగా తగ్గించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

## రెండేళ్లలో ఉస్మానియా నూతన ఆసుపత్రి.. సీఎం కీలక ఆదేశాలు



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు.. ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు.

హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణాలపై 24ఐ7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని సీఎం సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## దళారులే దందా చేస్తే ప్రభుత్వం ఉన్నట్టా లేనట్లా? కవిత



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన పాపానికి అన్నదాతలు అరిగోస పడుతున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మక్క కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ ఎక్స్ వేదికగా ఆమె పోస్టు పెట్టారు. దళారులే ఏకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కన్నా రూ.400 తక్కువకు మక్కలు కొనుగోలు చేస్తున్నారంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు సమయానికి విత్తనాలు, ఎరువులు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయలేకపోతోందని, రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల వ్యథలు పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి..

### 'ఒరికా' ప్రతినిధులకు మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అన్నారు. జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు తమ రాష్ట్రం అత్యంత అనుకూలమని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సస్టెయినబిలిటీ, మాన్యుఫాక్చరింగ్, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఒరికా సంస్థను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ, అమలు చేస్తున్న ప్రోత్సాహకర, ప్రగతిశీల విధానాలు అభినందనీయమని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీసీసీలో డిజిటల్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ తదితర రంగాల్లో 600 మంది హై స్కిల్డ్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ వివిధ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అని ఒరికా సంస్థ సీఈవో ఎండీ సంజీవ్ గాంధీ తెలిపారు. 'ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్'లో కీలకోపన్యాసం చేసేందుకు ఆస్ట్రేలియాకు వెళ్లిన మంత్రి శ్రీధర్‌బాబును వివిధ కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# ఈ నెల 30న తెలంగాణ బంద్

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల ఇష్యూ

### బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు

**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్ పాటిస్తామని ప్రైవేట్ కళాశాలల సమాఖ్య ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే, బంద్‌కు సంబంధించి ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు అందజేస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఈ నెల 30న ఎస్ఎఫ్ఐ తెలంగాణ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తున్న విద్యా సంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ బంద్‌కు పిలుపునివ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. అయితే, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సర్కార్ ఉదాసీన వైఖరికి నిరసనగా.. ఈ నెల 30న రాష్ట్రంలోని అన్ని ఇంజినీరింగ్, ఆఫ్ ప్రొఫెషనల్, డిగ్రీ, పీజీ విద్యా సంస్థలు, యూనివర్సిటీలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు X (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు.

## ఏపీ ఇంటర్ విద్యా విధానంలో కీలక మార్పులు




**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఏపీలో ఇంటర్ విద్యా విధానంలో బోర్డు కీలక మార్పులు చేసింది. ఇంటర్ విద్యావిధానంలో కొత్తగా ఎలక్టివ్ సబ్జెక్ట్ విధానాన్ని తీసుకువచ్చింది. దీంతో ఏ గ్రూప్ విద్యార్థులు అయినా 24 సబ్జెక్టుల్లో నచ్చిన వాటినికి ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. అంతే కాకుండా గణితం సబ్జెక్టును 1ఏ, 1బీ ఒకే సబ్జెక్ట్‌గా మార్చింది. గతంలో ఒక్కో పేపర్‌కు 75 మార్కులు ఉండగా పాస్ మార్కులు 26, ఇప్పుడు గణితం ఒక్కో పేపర్ 100 మార్కులుగా నిర్ణయించింది.

దీంతో పాస్ మార్కులు 35గా నిర్ణయించింది. బైపీసీలో బోటనీ, జువాలజీ కలిపి బయాలజీగా మార్చింది. కాగా ఫస్టియర్‌లో 85 మార్కులకు పరీక్ష నిర్వహిస్తే 29 మార్కులు వస్తే పాస్ గా నిర్ణయించింది. సెకండియర్ లో 30 మార్కులు వస్తే పాస్ గా మార్చింది. అదే విధంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ విద్యార్థులకు ప్రాక్టికల్ మార్కులను 30 మార్కులుగా నిర్ణయించింది. అయితే గతంలో ఫెయిల్ అయ్యి పరీక్షలు రాస్తున్న వారికి ఈ మార్పులు వర్తించవని స్పష్టం చేసింది.

# తెలంగాణలో మరో ఉప ఎన్నిక?

మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్ ఫలితం ఆధారంగా నిర్ణయం?:



అయితే పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు తప్పదని వీరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు బలమైన ఆధారాలు ఉన్నాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. వీరి విషయంలో చర్యలు తప్పవనే టాక్ ఉంది. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ ఏకంగా కాంగ్రెస్ బీ-ఫామ్ తో లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారు. దీంతో ఆయనపై చర్యలు అనివార్యం అనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇక వెనకడుగు వేసినా లాభం భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ దానం విషయంలో ఉప ఎన్నికకు రెడీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ లో దానంను ప్రచారానికి దింపారని టాక్ వినిపిస్తోంది. ఫిరాయింపుల విషయంలో ప్రతిపక్షాలు పదే పదే కార్నర్ చేస్తున్న క్రంలో జూబ్లీహిల్స్ ఫలితం సానుకూలంగా వస్తే దానం చేత రాజీనామా చేయించడం ద్వారా బీఆర్ఎస్, బీజేపీలని డిఫెన్స్ లోకి నెట్టాలనే వ్యూహంతో కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి మారుతున్న తాజా పరిణామాలు రాష్ట్రంలో మరో ఉప ఎన్నికకు కారణం అవుతుందా లేదా అనేది కాలమే సమాధానం చెప్పనుంది.

## నా చావుకు కేటీఆర్, వాళ్లే కారణం.. బీఆర్ఎస్ మహిళా కార్యకర్త సంచలన పోస్ట్



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ మాజీ కార్యకర్త ఆశప్రియ సోషల్ మీడియాలో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ సంచలన పోస్ట్ చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా తనను వేధింపులకు గురి చేస్తుందని పేర్కొన్నారు. తన చావుకు PJMR ,HS మరియు KTR కారణం అంటూ పేర్కొన్నారు. కొన్ని గంటల్లో తన నుండి ఎలాంటి పోస్ట్ రాకుండా చనిపోయాననే అర్థం అని తెలిపారు. వేధింపులకు సంబంధించిన ఆధారాలు అన్నీ తన వాట్సాప్ సెల్ఫ్ చాట్‌లో ఉన్నాయని చెప్పారు. తనపై వేధింపులకు ఎవరు కారణం అనేది అక్కడ ఉంటుందని చెప్పారు. ఇదే తన మరణ వాంగ్మూలం అని కేసు పెడితే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకువస్తుందని, అందుకే తాను చనిపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

తనను ఒకరు ప్రశాంతంగా ఉండనివ్వడంలేదని తెలిపారు. దానికి ముందు సోషల్ మీడియాలో తనపై చేసిన కామెంట్లకు సంబంధించిన స్క్రీన్ షాట్స్‌ను ఆశప్రియ ట్విట్టర్ లో షేర్ చేశారు. కేటీఆర్ నువ్వు ఏం మనిషివి.. నీ మనుషులు ఏం మాట్లాడుతున్నారు నా గురించి అంటూ ప్రశ్నించారు. పార్టీలో ఉండే మహిళలతో నీకు సంబంధం ఉందని తన ఫోన్ లో చెప్పారని ఆరోపించారు. మాట్లాడిన సాక్ష్యాలు బయటపెట్టాలా అని ఏంది అని నిలదీశారు. నాపై ఎవరు వేధింపులకు పాల్పడుతున్న పిల్ల జమిందార్‌ను నీకు తెలిసి కూడా పక్కన పెట్టుకుని ఫోటోలు దిగుతున్నావ్ అంటే, నువ్వే ఎంకరేజ్ చేస్తున్నావని అర్థం అంటూ ఆరోపించారు. ఇదిలా ఉంటే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిని ఆశప్రియ బీఆర్ఎస్ కార్యకర్తగా పార్టీలో ఎంతో చురుకుగా ఉండేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ పార్టీకి మద్దతుగా పోస్టులు చేసేశారు. అయితే ఏం జరిగిందో కానీ తరవాత పార్టీకి గుడ్ బై చెప్పారు. గతంలోనూ బీఆర్ఎస్ సోషల్ మీడియా తనను వేధింపులకు గురి చేస్తోందని ఆశప్రియ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇక తాజాగా ఆమె చేస్తున్న పోస్టులు హాట్ టాపిక్ గా మారాయి.

## ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనివ్వం.. బండి సంజయ్ సెన్సేషనల్ కామెంట్స్



**న్యూస్ డెస్క్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా.. అంటూ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు వెళ్లారు. అక్కడ బండి సంజయ్, శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. తాము బ్లాక్‌మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని హెచ్చరించారు. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా అని ధ్వజమెత్తారు. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలని బండి సంజయ్ ఆక్షేపించారు. బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుంచే పంపుతున్నారు కదా.. అంటూ బండి సంజయ్ సెటైర్లు వేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా.. అని అన్నారు. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని అన్నారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి.. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని వార్నింగ్ ఇచ్చారు. ఇక కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని కామెంట్ చేశారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు.

## మరోసారి భూముల వేలానికి రెడీ అవుతోన్న హెచ్ఎండీఏ




మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో హెచ్ఎండీఏ నగరంలో ఎక్కడైనా స్థలాలు, ప్లాట్లను వేలం వేయడానికి ముందుకు వస్తే.. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు రెండు, మూడు రెట్లు అధిక ధర పలుకుతూ ఖజనాకు భారీ ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా హెచ్ఎండీఏ మరోసారి భూముల వేలానికి రెడీ అవుతోంది. ఈ సారి రూ.3 వేల కోట్ల రూపాయల ఆదాయం టార్గెట్‌గా 25 ఎకరాల భూమి వేలం వేయడానికి రెడీ అవుతోంది. ఆ వివరాలు..

ఇప్పటి వరకు నగరంలో.. ప్రభుత్వ భూములను వేలం వేసి ఆదాయం సంపాదించడంలో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ముందు స్థానంలో ఉండగా.. ఇప్పుడు దీనికి పోటీగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) వచ్చేసింది. ఇది నగరంలోని కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో సుమారు 25 ఎకరాల భూమిని అమ్మడానికి రెడీ అవుతోంది. దీని ద్వారా ప్రభుత్వ ఖజనాకు రూ.3,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందంటున్నారు. నవంబర్‌లో వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది.

నవంబర్ మొదటి వారంలో లేదా జూబ్లీహిల్స్ బైఎలక్షన్ తర్వాత ఈ భూముల వేలానికి సంబంధించి హెచ్ఎండీ నోటిఫికేషన్ జారీ చేయాలని యోచిస్తోంది. అనుకున్న ప్రకారం జరిగితే.. నవంబర్ చివరి వారంలో ఈ భూముల వేలం జరుగుతుందని భావిస్తున్నారు. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, వచ్చే నెలలో నియోపోలిస్ లేఅవుట్‌లో 25 ఎకరాలకు సంబంధించిన ఫేజ్-3 వేలం నిర్వహించాలని అథారిటీ యోచిస్తోందని తెలిపారు.

నియోపోలిస్ లేఅవుట్‌లో భూముల వేలం కోసం హెచ్ఎండీఏ కనీస ధరను నిర్ణయించే పనిలో ఉంది. గతంలో నియోపోలిస్‌లో జరిగిన రెండు దశల వేలంలో.. ఎకరాకు అత్యధిక కనీస ధరను రూ.35 కోట్లుగా నిర్ణయించారు. ఆగస్టు 2023లో జరిగిన ఫేజ్-2 వేలంలో హెచ్ఎండీఏ ఎకరా భూమిని రూ.100 కోట్లకు విక్రయించి రికార్డు సృష్టించింది. హైదరాబాద్‌లో భూముల వేలానికి సంబంధించి గత నెల వరకు ఇదే అత్యధిక ధర. అయితే, ఈ అక్టోబర్ నెల ప్రారంభంలో టి ఎస్ఐఐసి, రాయదుర్గం భూముల వేలంలో.. ఎకరా ధర గరిష్టంగా రూ.177 కోట్లు పలికి గత రికార్డులను బద్దలు కొట్టింది

అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం నియోపోలిస్‌లో ఇప్పటి వరకు రెండు దశల్లో సుమారు 95 ఎకరాల భూమిని వేలం వేసిందని తెలిపారు. మొదటి దశ భూమల వేలం 2021 జూన్‌లో జరిగింది. దీని ద్వారా సుమారు రూ.2,000 కోట్లు వచ్చాయి. 2023 ఆగస్టులో జరిగిన రెండో దశ భూముల వేలంలో హెచ్ఎండీఏ ప్రభుత్వానికి రూ.3,300 కోట్లు సంపాదించి పెట్టింది.

## “విద్యపై రాష్ట్ర ప్రభుత్వానికి ధ్యాస లేక విద్యా వ్యవస్థ కుప్పకూలుతోంది”-రఘునాథ్ వెరబెల్లి

**ఖానాపూర్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖపై ఎక్కువ ఆసక్తి, కానీ విద్యా శాఖపై మాత్రం నిర్లక్ష్య వైఖరి కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తీవ్రంగా విమర్శించారు.బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, స్థానిక నాయకులతో కలిసి బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ (లక్షెట్టిపేట) వార్డెన్ బాలాసంకుల రాజ్ గోపాల్ రావు నివాసాన్ని సందర్శించారు.రాజ్ గోపాల్ రావు గత నాలుగు నెలలుగా ప్రభుత్వం చెల్లించాల్సిన ?8 లక్షల పెండింగ్ బిల్లులు రాకపోవడం, ప్రొసీడింగ్స్ ఆలస్యం కావడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన అందరినీ కలచివేసిందని ఆయన తెలిపారు. “ఇంత దారుణ పరిస్థితి ఏర్పడి, ఒక ప్రభుత్వ ఉద్యోగి తల్లి గాజులు అమ్మి కుటుంబాన్ని నెట్టుకొచ్చే స్థితి రావడం దురదృష్టకరం,” అని రఘునాథ్ వెరబెల్లి అన్నారు.విద్యా రంగం నిధుల కొరతలో కుప్పకూలే దశలో,విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు,మధ్యాహ్న భోజన పథకం , బిల్లులు ఏప్రిల్ 2025 నుండి చెల్లించలేదని,గుడ్ల సరఫరా బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని,మూడు నెలల మిడ్‌డే మీల్ బిల్లులు కూడా చెల్లించలేదని అన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు దాటినా, ఇప్పటివరకు పాఠశాల నిధులు,ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ కారణంగా హెడ్ మాస్టర్లు స్వంతంగా చాక్ పీసులు, డస్టర్లు, మరమ్మత్తులు, కార్యక్రమాల ఖర్చులను భరించాల్సిన పరిస్థితి నెలకొంది.ఉపాధ్యాయులు, వార్డెన్లు ఆర్థిక ఇబ్బందుల్లో,రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ–“విద్యా శాఖ, సంక్షేమ శాఖ బిల్లులు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. వార్డెన్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, టీచర్లు తమ జీపీఎఫ్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం తలపట్టుకుని,తిరుగుతున్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం,”అన్నారు,వెంటనే బకాయిలు చెల్లించాలి – బీజేపీ డిమాండ్,రాష్ట్ర ప్రభుత్వం విద్యా



రంగాన్ని నిర్లక్ష్యం చేస్తే, అది భవిష్యత్ తరాలకు పెద్ద నష్టం అవుతుందని రఘునాథ్ హెచ్చరించారు. “విద్యా, సంక్షేమ శాఖలకు పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. లేకపోతే బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభిస్తుంది,” అని ఆయన తెలిపారు. 1. “విద్యా రంగం కుప్పకూలే దశలో ు రేవంత్ రెడ్డి పాలనపై బీజేపీ దుమ్మెత్తిపోస్తూ”2. “ఎక్సైజ్‌పై ధ్యాస, ఎడ్యుకేషన్‌పై నిర్లక్ష్యం–బలైపోతున్న విద్యా వ్యవస్థ”3. “హాస్టల్ వార్డెన్ ఆత్మహత్యాయత్నం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యం – బీజేపీ ఆగ్రహం”4. “విద్యా రంగం చీకటిలో ు బకాయిలతో ఊపిరాడని పరిస్థితి”


## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### బీసీ సంఘం నేత పంతకాని శ్రీనివాస్ నేత



**మంథని, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** బీసీల ఆరాధ్య దైవం ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సోమవారం అర్ధరాత్రి వరంగల్ లోని ఉర్సు కరీమాబాద్ దర్గా ప్రాంతంలోని ఆటో స్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వంగరి రాహుల్ ని కఠినంగా శిక్షించడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూడాలని, బీసీ ఉద్యమం బీసీ రిజర్వేషన్ల అంశం కీలక దశలో ఉన్న ఈ సమయంలో ఈ సంఘటన జరగడంతో ఏమైనా కుట్ర కోణం దాగి ఉందా అని లోతుగా విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలి గతంలో ఒకసారి ఈ విగ్రహాన్ని ధ్వంసం చేయగా మిల్స్ కాలనీ పోలీసులు చొరవ తీసుకొని తిరిగి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించగా ఆ విగ్రహాన్ని కూడా ధ్వంసం చేయడం హేయమైన చర్య అని నిందితుడుని కఠినంగా శిక్షించడంతోపాటు ప్రభుత్వమే తిరిగి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించకపోతే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ హెచ్చరించారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం రూ.25 లక్షల రూపాయల ఆస్తి నష్టం



**మొగుళ్ళపల్లి, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ ఇల్లు షార్ట్ సర్క్యూర్ తో దగ్ధం కావడం జరిగింది. హైద్రాబాదులోని నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల జాకీర్ బంగ్లా గౌడలోని అపార్ట్మెంట్ లో బుర్ర రమేష్ గౌడ్ నివాసం ఉంటున్నాడు. కాగా మంగళవారం రాత్రి 11 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ సంబంధించినది. ఈ క్రమంలో 10 తులాల బంగారం, రెండు ఏసీలు, రెండు లక్షల నగదు, మూడు లాప్ టాప్ లు, పెద్ద టీవీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, రెండు సెల్ ఫోన్స్, ఫర్నిచర్, వంట సామాగ్రి, బెడ్స్ అగ్ని ప్రమాదంలో దగ్ధం కావడం జరిగింది. కాగా బుర్ర రమేష్ గౌడ్ హైద్రాబాదులోని నర్సింగ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి బుర్ర రమేష్ గౌడ్ ను పరామర్శించి, అగ్ని ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఎంజేపీ గురుకుల పాఠశాలను అకౌస్మికంగా తనిఖీ చేసిన జడ్జి చిలుకమారి పంచాక్షరి



**మొగుళ్లపల్లి, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఎంజేపీ గురుకుల పాఠశాల మరియు మండలంలోని కొరికి శాల గ్రామంలో గల కస్తూర్బా గురుకుల పాఠశాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో విలేజ్ లీగల్ కేర్ సపోర్ట్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా ఎంజేపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అలాగే కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ తో కలిసి వంటగదిలను, డైనింగ్ హాల్స్,టాయిలెట్స్, టీచింగ్ పరిశీలించిను అనంతరం జడ్జి పంచాక్షరి మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచి నాణ్యమైన భోజనం అందించాలని, మంచి చదువును బోధించాలని గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో మీరు ఏ లక్ష్యం కోసం చూస్తున్నారో ఆ లక్ష్యం అందే వరకు పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి మీ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు



**మంథని, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు కోరారు. కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు,ఏజీఎంలు ఇంతియాజ్ ఆలీ, లోకే రాజశేఖర్,మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్ లు సేకరించారు. ఈ సందర్భంగా కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు మాట్లాడుతూ సహకార బ్యాంకు చేసే డిపాజిట్ల పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. ఇతర బ్యాంకు లకంటే ఎక్కువగా సహకార బ్యాంకు లో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు. 333రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం, సీనియర్ , మహిళలకు అత్యధికంగా 8.50శాతం వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలు, అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందేబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ టు కరీంనగర్ నూతన బస్ సర్వీసును ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్

### 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ నెరవేరిన వేళ
### గ్రామాల అనుసంధానికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి.
### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
### ఘన స్వాగతం పలికిన బేతిగల్ గ్రామస్థులు.




**వీణవంక, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** బుధవారము రోజున హుజరాబాద్ డిపో పరిధిలో జమ్మికుంట నుండి వయా బెతిగల్ కేశపట్నం మీదుగా కరీంనగర్ కు నూతన బస్ సర్వీసును గ్రామస్తులతో కలిసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొడితల ప్రణవ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణబ్ బాబు మాట్లాడుతూ నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఈ రోజు నిజమయ్యిందని, ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని కొంతదూరం ప్రయాణించారు. జమ్మికుంట నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి,భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని, ఏళ్లుగా ఈ మార్గము లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని, దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

వీణవంక మండల పరిధిలోని బేతీగల్,వల్భాపూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అందజేశారు. బేతిగల్ గ్రామంలో 4,వల్భాపూర్ గ్రామంలో 3 చెక్కులను 3,15,000/- రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసి అనంతరం వెంటనే చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

### విగ్రహాన్ని కూల్చిన దుండగులపై పిడి యాక్ట్ కేసు నమోదు చేయాలి.
### మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
### తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** వరంగల్ జిల్లా కరీంబాద్ ఉర్స్ వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని కూల్చడం చాలా బాధాకరం అని, మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాపూలేకు చదువు నేర్పి పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి విద్య నేర్పించడం జరిగిందని. ఆనాటి కాలంలో పాఠశాలలో చదువుకోకుండా ఉన్న కొన్ని కులాలకు జాతులకు మహెూన్నతమైన ఆలోచనతో అనేక ఇబ్బందులకు అవమానాలకు గురై వారికి చదువు నేర్పించిన మహెూన్నతమైన వ్యక్తులు .చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు అండగా నిలబడి ఉన్న జ్యోతిరావు పూలే ప్రభుత్వం దుండగుల పైన పిడి యాక్ట్ తో చట్టపరమైన కేసులు నమోదు చేస్తూ కఠినంగా శిక్షించాలని, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. విగ్రహాన్ని కూల్చిన స్థలంలోనే ప్రభుత్వం మహాత్మ జ్యోతిబాపూలే నిలువెత్తు కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్ చేస్తున్నాం .సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఉర్సు ప్రాంతంలో మసీదు దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం చేయడం ఇంతకుముందు ఒకసారి ఇదే స్థానంలో విగ్రహాన్ని దుండగులు కూల్చడం మరొక మారు దేశాయిపేటలో పరిధిలో కూడా విగ్రహాన్ని కూల్చడం జరిగిందని, మహెూన్నతమైన వ్యక్తి సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ కులాలకు, మతాలకు అతీతంగా పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించడం జరిగిందని, కులాలకు అతీతంగా పోరాటం చేసిన సామాజిక విశ్లేషకుడు నవ సమాజం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించడం హేయమైన చర్య అన్నారు ..విగ్రహాలను కూల్చిన దుండగులపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు, ప్రభుత్వం విగ్రహాలకు సీసీ కెమెరాలు ఏర్పాట చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ప్రజలు ఐక్యమత్యంతో మహనీయుల పోరాటాల స్ఫూర్తితో ముందుకు నడవాలని కోరుచున్నాము. ఇప్పటికైనా మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## వీణవంక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్

**వీణవంక, 22 అక్టోబర్ (కెరటం న్యూస్):** వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో బుధవారం రోజున వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో వారి నివాసంలో ఆయన్ను పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డ్రెస్సింగ్ రూం విషయాలు లీక్..
# అందుకే సర్ఫరాజ్ పై వేటు !



స్పోర్ట్స్ న్యూస్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్): టీమిండియా ఏ వర్సెస్ దక్షిణాఫ్రికా ఏ జట్ల మధ్య త్వరలో నామమాత్రపు టెస్టులు జరగనున్నాయి. అనధికారికంగా జరగనున్న ఈ టెస్ట్ మ్యాచ్ ల నేపథ్యంలో భారత జట్టును ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఈ లిస్టులో రిషబ్ పంత్ కు కెప్టెన్సీ ఇస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల గాయపడి కోలుకున్న రిషబ్ పంత్ కు అవకాశం ఇవ్వడమే కాకుండా కెప్టెన్సీ ఇవ్వడం గమనార్హం. సాయి సుదర్శన్ కు వైస్ కెప్టెన్సీ ఇచ్చారు. అయితే దేశవాళి, రంజీ ట్రోఫీలో అద్భుతంగా రాణిస్తున్న సర్ఫరాజ్ఖాన్ కు మాత్రం చోటు దక్కలేదు.

టీమిండియా కోసం ఇటీవల కాలంలోనే 17 కేజీలు తగ్గి అద్భుతమైన ఫిట్నెస్ సాధించాడు సర్ఫరాజ్ఖాన్. అయినప్పటికీ అతన్ని సెలెక్ట్ చేయలేదు బీసీసీఐ.దీని అంతటికి కారణం టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అని తెలుస్తోంది. గతంలో బాక్సింగ్ డే టెస్ట్ సందర్భంగా డ్రెస్సింగ్ రూమ్ విషయాలను సర్ఫరాజ్ఖాన్ లీక్ చేశాడట. అప్పటి నుంచి సర్ఫరాజ్ఖాన్ పై కోపం పెంచుకున్నాడట గౌతమ్ గంభీర్. ఈ కారణంగానే తాజాగా ప్రకటించిన జట్టులో అతనికి ఛాన్స్ ఇవ్వలేదని తెలుస్తోంది.

# పాకిస్తాన్ ఎలిమినేట్..

## న్యూజిలాండ్ తో టీమిండియా మ్యాచ్..ఓడితే ఇంటికే!



స్పోర్ట్స్ న్యూస్, 22 అక్టోబర్ (కెరటం న్యూస్): మహిళల వన్డే వరల్డ్ కప్ లో పాకిస్తాన్ కథ ముగిసింది. ఈ టోర్నమెంట్ లో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని మహిళల పాకిస్తాన్ జట్టు, ఇంటి దారి పట్టింది. నిన్న దక్షిణాఫ్రికా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగగా, సఫారీలు అద్భుత విజయం దక్కించుకున్నారు. ఈ మ్యాచ్ లో 150 పరుగుల తేడాతో పాకిస్తాన్ చిత్తుచిత్తుగా ఓడింది. ఈ మ్యాచ్ లో ఓటమి నేపథ్యంలో అధికారికంగా ఈ టోర్నమెంట్ నుంచి పాకిస్తాన్ ఎలిమినేట్ అయింది. ఇప్పటికే బంగ్లాదేశ్ కూడా ఎలిమినేట్ అయిన సంగతి తెలిసిందే. శ్రీలంక కూడా ఎలిమినేట్ అయ్యే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మూడు జట్లు ఇప్పటికే సెమీస్ కు దూసుకువెళ్లాయి. నాలుగో స్థానం కోసం ఇండియాతో పాటు న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. రేపు ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ ఉంది. ఇందులో టీమిండియా గెలిస్తే సెమీస్ అవకాశాలను మరింత పెంచుకుంటుంది. దీంతో పాటు బంగ్లాదేశ్ పైన కూడా ఓ మ్యాచ్ టీమ్ ఇండియా గెలవాల్సి ఉంటుంది. ఇలా వరుసగా రెండు మ్యాచ్ లలో టీం ఇండియా గెలిస్తేనే, సెమీస్ కు వెళుతుంది. ఇందులో ఒక్కటి ఓడిపోయినా టీమిండియా ఇంటి దారి పట్టడమే.

# బ్రహ్మానందంను
## అవమానించిన నిర్మాత



మూవీ న్యూస్ , 22 అక్టోబర్ (కెరటం న్యూస్): తన కామెడీ టైమింగ్తో ఎంతోమందిని కడుపుబ్బా నవ్వించిన కమెడియన్లో బ్రహ్మానందం ఒకరు. వేయికి పైగా సినిమాల్లో నటించిన ఆయన నటన ఎంత అద్భుతంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కమెడియన్గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్గానూ నటించి మెప్పించారు. స్టార్ కమెడియన్గా గుర్తింపు తెచ్చుకున్న బ్రహ్మానందం 69 ఏళ్ల వయసులోనూ విరామం తీసుకోకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. స్టార్ హీరోల చిత్రాల్లో కమెడియన్ కనిపిస్తూ తన కామెడీ డైలాగ్స్తో నవ్విస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఇంత అద్భుతమైన నటుడిని ఓ నిర్మాత అవమానించారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అది చూసిన నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అసలు విషయంలోకి వెళితే.. ప్రముఖ నిర్మాత ఎస్కెఎన్ 'కె-ర్యాంప్' సక్సెస్ మీట్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా.. పలు వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. ఏమన్నారంటే.. కిరణ్ అబ్బవరం బ్యాక్గ్రౌండ్ లేకుండా వచ్చి సక్సెస్ అందుకున్నాడు. అన్నా నేను సంవత్సరానికి రెండు మూడు చిత్రాలు చేస్తే చాలు అంటాడు. ఏ మూవీ కంఫర్ట్గా ఉండాలని ఏ రోజు అడగడు. కిరణ్ లాంటి హీరోల గురించి చెప్పుకుంటే ఇలాంటి హీరోలు ఉండడం ఇండస్ట్రీకి ముఖ్యం. అల్లు అర్జున్ గారితో నేను చాలా సంవత్సరాల నుంచి ట్రావెల్ చేస్తున్నాను.

ఆయన నటించిన 'రేసుగుర్రం' సినిమాలో చివర్లో బ్రహ్మానందం క్యారెక్టర్ ఉంటుంది. ఆ క్యారెక్టర్ 15 నిమిషాల ఉంటుందని చూసుకోలేదు.. అది మూవీకి వర్కౌట్ అవుతుందని మాత్రమే అల్లు అర్జున్ చూశారు. ఆయన ఈ రోజు మంచి పొజిషన్లో ఉన్నారు" అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అందులో ఐకాన్ స్టార్ను గారు అని.. బ్రహ్మానందంను ఏకవచనంతో పిలిచి అవమానించాడని ఫ్యాన్స్ ఎస్కెఎన్పై మండిపడుతున్నారు.

# నా సినిమాను కాపీ కొట్టి 'ఓజీ' తీశారు..
## దుమారం రేపుతున్న డైరెక్టర్ కామెంట్స్!




మూవీ న్యూస్ , 22 అక్టోబర్ (కెరటం న్యూస్): పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో ప్రియాంక మోహన్ హీరోయిన్గా నటించింది. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదలై బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించింది. అంతేకాకుండా వరల్డ్ వైడ్గా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా ఈ సినిమా కోసం ఇన్నాళ్లుగా ఎదురుచూసిన అభిమానుల ఆకలి తీర్చింది. ఇందులో సీన్స్, మ్యూజిక్ 'ఓజీ' మూవీకి హైలెట్గా నిలిచాయి. ప్రేక్షకుల ఆదరణ పొందడంతో పాటు సెలబ్రిటీలను కూడా మెప్పించింది. ఇలాంటి సినిమాను కాపీ చేశారంటూ కన్నడ డైరెక్టర్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి.

కన్నడ డైరెక్టర్ ఆర్. చంద్రు ఓ ఇంటర్వ్యూలో పాల్గొని షాకింగ్ కామెంట్స్ చేసి ట్రోల్స్కు గురయ్యారు. "నేను 2023లో రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా 'కబ్జా' అనే సినిమాను స్ఫూర్తిగా తీసుకుని 'ఓజీ' తీశారు. చాలా వరకు సీన్స్ నా మూవీని పోలి ఉంటాయి" అని అన్నారు. ప్రస్తుతం చంద్రు కామెంట్స్ సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు, పవన్ కళ్యాణ్ అభిమానులు మండిపడుతున్నారు. ఫ్లాప్ అయిన సినిమాతో పోల్చడమే కాకుండా.. హిట్ అయిన 'ఓజీ' గురించి అలా మాట్లాడటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అతని తప్పు తెలుసుకుని పవన్ కళ్యాణ్కు క్షమాపణలు చెప్పాలని కోరుతున్నారు.

# ఎన్నాళ్లు.. మా కన్నీళ్లు

## ఖమ్మంలో విశ్రాంత ఉద్యోగుల నిరసన

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులు కూడా పౌరులుగా వారికి జీవించే హక్కుకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్‌బాబు డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు ఉన్నదని కానీ కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమ ఆర్థిక ప్రయోజనాలు అందకపోవటంతో బలవన్మరణం పాలవుతున్నారని వందలాది పెన్షనర్లు తమ ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మంలో కొవ్వొత్తులతో నివాళుల ప్రదర్శన నిర్వహించారు. తమకు జీవించే హక్కు కావాలని. ఉద్యోగ విరమణ చెంది 20 నెలలు కావస్తున్న తమకు రావలసిన ఆర్థిక బకాయిలు ప్రభుత్వం విడుదల




చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ సమస్యలతో కొందరు బలవన్మరణం పాలవుతున్నారని ఇకనైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని న్యాయంగా రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లను ప్రదర్శించారు. నెహ్రూ నగర్ లోని పెన్షనర్స్ భవన్ నుండి జిల్లా పరిషత్ సమీపానగల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య పాల్గొని అనంతరం వారినిర్దేశించి మాట్లాడుతూ.. 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ సమస్యలతో బలవన్మరణం చెందారని వారి మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేదరమెట్ల సుబ్బయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో 30 సంవత్సరములకు పైగా సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారికి న్యాయంగా రావలసిన జిపిఎఫ్. గ్రాడ్యూటీ, కమ్యూటేషన్, సరెండర్ లీవ్, జీవిత బీమా, తదితర ఆర్థిక బకాయిలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వారిని తీవ్ర ఆర్థిక ఇబద్దులకు గురి చేస్తున్నందున జిల్లా మంత్రివర్యులు జోక్యం చేసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ.. రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేసి మరిన్ని బలవన్మరణాలకు తావు లేకుండా మానవ హక్కుల కమిషన్, జోక్యం చేసుకొని వారిని రక్షించాలని వారికి జీవించే హక్కును కాపాడాలని కోరారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి..

### ఎన్నాళ్లు మా కన్నీళ్లు..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు పడుతున్న మానసిక క్షోభను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుని ఇకనైనా పెండింగ్‌లో ఉన్న సుమారు తొమ్మిది వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఖమ్మంలో విశ్రాంత ఉద్యోగులు క్యాండిల్స్ చేపట్టి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024 మార్చి నుంచి నేటి వరకు సుమారు 16,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయ్యారని వారికి ప్రభుత్వ పరంగా తమ సర్వీసులో దాచుకున్న జిపిఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ ఇన్సూరెన్స్ వివిధ పథకాల్లో దాచుకున్న సొమ్మును గ్రాడ్యుటి, పెన్షన్ ఇవన్నీ కలిపి విడుదల చేయాల్సిన సుమారు 9వేల కోట్లు నిధులను విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లోని అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు వారు ప్రభుత్వ సర్వీస్ నుంచి రిటైర్ అయ్యే సమయంలో ఒక్కొక్కరికి సుమారు రూ.30 లక్షల నుండి రూ.50 లక్షల వరకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని కానీ 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి తెలంగాణ రాష్ట్రంలో కేవలం పెన్షన్ మాత్రమే విడుదల చేస్తూ జిపిఎఫ్ గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఇన్సూరెన్స్ గ్రాడ్యుటి తదితర బెనిఫిట్స్ ను పెండింగ్‌లో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.

### హైకోర్టు తీర్పును గౌరవించండి..

విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని చెప్పిన సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని వారు ఆరోపించారు. రిటైర్ అయిన తర్వాత విశ్రాంత ఉద్యోగులు సుఖంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటారని పిల్లల పెళ్లిళ్లు, సొంతిల్లు కొనుక్కోవాలని ఎన్నో కలలు కంటారని అలా దాచుకున్న డబ్బులు రాక మానసిక ఆందోళనతో అనారోగ్యం పాలవుతున్నారని ఫలితంగా కార్పొరేట్ వైద్యం అందుకోలేక విశ్రాంత ఉద్యోగులు తనువు చాలిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఓ విశ్రాంత ఉద్యోగి పత్రిక ముఖంగా తన ఆవేదన తెలియజేసిన ఘటన రాష్ట్ర ప్రజలందరికీ తెలుసేనని వారు గుర్తు చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకుండా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు పదహారువేల మంది తెలంగాణ రాష్ట్రంలో మానసిక క్షోభను అనుభవిస్తున్న విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, పిఆర్సిని కూడా విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండున్నర లక్షల మంది పెన్షనర్లు ఉన్నారని వారందరికీ ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తమ సర్వీస్ లో ఉన్నప్పుడు వివిధ పథకాలలో డబ్బులు దాచుకున్న ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత 20 నెలలుగా ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడంతో చాలామంది పెన్షనర్లు హైకోర్టును ఆశ్రయించాలని వారు గుర్తు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన హైకోర్టు ఆరు వారాల్లోగా రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను చెల్లించాల్సిందేనని ఆదేశాలు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ఒక పక్క హైకోర్టు తీర్పు అమలు చేయకుండా మరో పక్క పెన్షనర్ల ఆందోళన పట్టించుకోకుండా ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. మానవ హక్కుల కమిషన్ జ్యోక్యం చేసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఆర్థిక ప్రయోజనాలు అందక బలవన్మరణాలు చెందుతున్న రిటైర్డ్ ఉద్యోగులను వారి సమస్యలను భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడు జీవించే హక్కును కాపాడాలని కోరుతూ ఈ నిరసన ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణయ్య, ఎం సుబ్బయ్య, జిల్లా నాయకులు టీ జనార్ధన్, ఎస్ పూర్ణచంద్రరావు, కాజా మొయినుద్దీన్, రాయల వెంకటనారాయణ, యు వెంకటేశ్వర్లు, సాంబశివరావు, డి కె శర్మ, రాజారావు, చావగాని బాబు, హనుమంతరావు, గురవయ్య, భాస్కర్ రెడ్డి, బాబురావు, పనిరాజ్ కుమార్, మురళి, వెంకటేశ్వర్లు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.